# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 15 జనవరి, 2026 | పేజీలు :04


# క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి అడ్లూరి



ప్రజాపక్షం/ధర్మపురి : ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, 11వ వార్డు మాజీ కౌన్సిలర్ జక్కు పద్మా రవీందర్ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండరును రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ ఏటా నిర్వహించే విధంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముద్రించిన జక్కు రవీందర్ పద్మలు అభినందనీయులని అన్నారు. సమాజ సేవలో ముందు ఉన్న జక్కు రవీందర్ పద్మను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ జక్కు రవీందర్, టీపీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సంగనభట్ల దినేష్ వెల్లటూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుల తాటిపర్తి శైలేందర్రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, తీగలధర్మారం సర్పంచ్ పందిరి అశోక్, ఆలయ ధర్మకర్త గుడ్ల రవీందర్, మాజీ సర్పంచ్ జంగిలి ప్రభాకర్, కోరుట్ల సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# నిజాంసాగర్‌లోకి 4,380 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

ప్రజాపక్షం/నిజాంసాగర్ : నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ ప్రాంతం నుండి 4380 క్యూసెసక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వస్తుందని ప్రాజెక్టు అధికారులు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఎగువ ప్రాంతంలో ఉన్న సింగూరు ప్రాజెక్టు స్వల్ప మరమ్మతుల కారణంగా అందులోని నీరు నిజాంసాగర్‌లోకి వదలడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో నిజాంసాగర్ నుండి ప్రధాన పంట కాలువ ద్వారా 700 క్యూస్కెల నీరు విడుదల చేస్తున్నామని, నిజాంసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు, 17.802 టీఎంసీలు కాగా ప్రస్థుతం 1402.88 అడుగులు, 14.830 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు పేర్కొన్నారు. దీంతోపాటు వ్యవసాయ అవసరాలకు పంట కాలువ ద్వారా 700ల క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు.

# కలమడుగులో 14 అక్రమ దుంగలు స్వాధీనం

ప్రజాపక్షం/జన్నారం : మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కలమడుగు గ్రామంలో నిర్వహించిన దాడుల్లో 14 అక్రమ దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు ఇందన్ పల్లి అటవీ రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వసనీయ సమాచారం మేరకు ఇందన్ పల్లి అటవీ రేంజ్ సిబ్బంది బుధవారం గ్రామంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టగా సుమారు 60 వేల రూపాయల విలువైన కలప పట్టుబడిందని, ఈ అక్రమ కలప వెంకటాపూర్ గ్రామానికి చెందిన రామడుగు వెంకటేష్‌కు సంబంధించినదిగా ప్రాథమిక విచారణలో తేలిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఎవరూ కూడా అనధికార కలపను వినియోగించరాదని, బదులుగా యుపివిసి, డబ్ల్యుపిసి వంటి రెడీమేడ్ తలుపులు, ధర్వాజలను వాడుకోవాలని కోరారు. అక్రమ కలప రవాణాపై విచారణ కొనసాగుతోందని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో అటవీ శాఖ సెక్షన్ అధికారులు రవి, హన్మంతరావు, బీట్ అధికారులు రాజేశ్వర్, తణ్వీర్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.



# గుర్తు తెలియని వాహనం ఢీకొని నీల్గాయ్ మృతి



ప్రజాపక్షం/ఎడపల్లి : గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో ఓ అరుదైన జంతువు బ్లూకౌ (నీల్గాయ్) ప్రాణాలు కోల్పోయింది. ఈ సంఘటన మంగళవారం రాత్రి నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. జాన్కంపేట్ గ్రామ శివారులోని స్ప్రింగ్ హోటల్ సమీపంలో ఉన్న గుట్ట ప్రాంతం నుంచి ఒక బ్లూ కౌ రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం దానిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ జంతువు తీవ్ర గాయాల పాలై సమీపంలోఇ పంట పొలాల్లోకి దూసుకెళ్లి అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న ఎడపల్లి పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతి చెందిన జంతువు బ్లూ కౌగా గుర్తించి, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని, పొలాల్లో ఉన్న మృతదేహాన్ని బయటకు తీశారు. జాన్కంపేట్ శివారులో ఒక వింత జంతువు చనిపోయిందన్న వార్త దావనంలా వ్యాపించడంతో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. సాధారణంగా ఈ ప్రాంతంలో ఇలాంటి జంతువులు అరుదుగా కనిపిస్తుండటంతో గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. అడవులకు నిప్పు పెట్టడం వల్లే అడవి జంతువులు జనాల్లోకి వస్తున్నాయని అటవీ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

రైతులకు పథకాలు వర్తించాలంటే..
తప్పనిసరి.. రైతులకు విశిష్ట కార్డు :

ఎఇఒ రాజు



ప్రజాపక్షం/బైంసా : కేంద్ర ప్రభుత్వం దేశంలోని రైతుల కోసం నూతనంగా ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో 14 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్యను కేటాయించనున్నారు. దీనిని యూనిట్ ఫార్మర్ ఐడీ అని పిలుస్తారు. దీని ద్వారా రైతులకు సంబంధించిన అన్ని వివరాలను డిజిటల్ రూపంలో ఒక దగ్గర భద్రపరుస్తారు. పథకాల అమలును మరింత సమర్థవంతంగా నిర్వహించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఫార్మర్ రిజిస్ట్రీ కోసం మండల పరిధిలో భూమి ఉన్న ప్రతి ఒక్కరైతు మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డుకు లింక్ ఉన్న మొబైల్ నెంబర్‌ను అధికారులకు ఇవ్వాలి రిజిస్ట్రర్ మొబైల్‌కు మూడు ఓటిపి రావడం జరుగుతుంది వాటిని వ్యవసాయ విస్తరణ అధికారికి తెలియజేయడం ద్వారా వాటన్నింటినీ ఎంట్రీ

తరువాయి 2లో

## గోదాదేవి కళ్యాణం



ప్రజాపక్షం/మల్లాపూర్ : మండలంలోని గుండంపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని గోదాదేవి రంగనాథ కళ్యాణాన్ని బుధవారం అత్యంత ఘనంగా జరిపించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు ప్రవీణ్ కుమార్ శర్మ స్వామివార్లకు ప్రత్యేక పూజలు జరిపించి ఏర్పాటుచేసిన మండపంలోకళ్యాణాన్ని ఘనంగా జరిపించారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో గ్రామ సర్పంచ్ డప్పుల పద్మ నరసయ్య, ఎఎంసి చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, గ్రామస్తులు రాజారెడ్డి రాజశేఖర్, గంగాధర్, మల్లేష్, శ్రీనివాస్ అంజయ్య, కొండయ్య, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## ఆప్రజాస్వామికంగా జర్నలిస్టులను అరెస్ట్ చేయడం తగదు

తెలంగాణ ఎస్సి, ఎస్టి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : నిబంధనలకు విరుద్ధంగా, ఆప్రజాస్వామికంగా రిపోర్టలను అరెస్ట్ చేయడం తగదని తెలంగాణ ఎస్సి, ఎస్టి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపకులు ఆరెల్లి మల్లేష్ పేర్కొన్నారు. సిట్ పోలీసులు ఎన్‌టివి ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్, రిపోర్టర్లు పరిపూర్ణ చారి, రమేష్‌లను అరెస్టు చేయడాన్ని ఖం డించారు. తప్పుడు వార్తలు రాసినా, ప్రసారం చేసినా చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశం ప్రభుత్వానికి ఉంటుందని, కానీ ఇలా నిబంధనలకు విరుద్ధంగా అరెస్ట్ చేయడం సరికాదన్నారు. జర్నలిస్టులు దేశ ద్రోహులు కాదని, పోలీసులు ఈ విధంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పాలకవర్గం పనితీరు అభినందనీయం



ప్రజాపక్షం/చందుర్తి : మండలంలోని కొత్తపేట గ్రామ పాలకవర్గం పనితీరు అభినందనీయమని బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ అన్నారు. సంక్రాంతి పండగ సందర్భంగా కొత్తపేట గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు అందరు సమిష్టిగా పాల్గొనడం ఆనందకరం అన్నారు. పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊరడి నరేష్, ఉప సర్పంచ్ పిట్టల రాజు, మాజీ సర్పంచ్ పిట్టల లాస్య ప్రసాద్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల నిర్వహణ



ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం భోగి పండుగ నాడు జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో గ్రామ సర్పంచ్ చేటుకూరి గంగోత్రి పరశురాం,ఉప సర్పంచ్ నల్లెల్లి మల్లవ్వ జనార్ధన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించగా ముత్యాల ముగ్గుల పోటీలో గ్రామ ఆడపడుచులు రంగుల అరవిల్లులా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజ్ కుమార్, గ్రామ వార్డు సభ్యులు నేరెళ్ల గంగాధర్, మంచాల నీరజ అంజయ్య, అన్నపూర్ సతీష్ గౌడ్, ముక్కల బాపన్న, రాచకొండ ఎల్లయ్య, లింగన్న, పద్మ శ్రీనివాస్, గొల్ల మానస మహేష్, మెండే రమేష్, రాచకొండ లతా రమేష్, గాలిపెల్లి అభి, మాజీ కాప్షన్ సభ్యులు అంకతి రాజన్న, రాచకొండ రాజయ్య, అంగన్వాడి టీచర్స్ ఎదు కళావతి, జల, పుష్ప లత, ఐకెపి సభ్యులు రమ్య, కోయల్ కార్ మీరాబాయి, కరోబార్ మంచాల సురేందర్, గ్రామ ఆడపడుచులు, వివిధ కుల సంఘాలు నాయకులు పాల్గొనడం జరిగింది.

## చెర్లపల్లి గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్ఐ వంశీకృష్ణ



ప్రజాపక్షం/గంగాధర : నింగిలోని చుక్కలన్ని నేలపై వాలినట్లు.. రంగుల హరివిల్లు భువిపై చేరినట్లు.. ముగ్గులను చక్కగా వేసి రంగురంగులతో అందంగా తీర్చిదిద్దిన ముగ్గులతో మండలంలోని చెర్లపల్లి(ఆర్) గ్రామంలో సంక్రాంతి శోభ సంతరించుకుంది. గ్రామ సర్పంచ్ ఎట్టెపు కనుకయ్య ఆద్వర్యంలో బుధవారం ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పాఠశాల ఆవరణలో మహిళలు, యువతులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొని రంగవల్లులతో ముచ్చటగా ముగ్గులు వేశారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి స్థానిక ఎస్ఐ వంశీకృష్ణ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా గౌతమి, యమున, వర్షిణి బహుమతులు అందుకున్నారు. విజేతలతో పాటు ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నేరెళ్ల అయిలయ్య, వార్డు సభ్యులు వేల్పుల రాములు, గుడసె తిరుపతి, జవ్వాజి సంతోష్, అమిశెట్టి లత వెంకటేష్, దొనుకుంటి లావణ్య తిరుపతి, అమిరిశెట్టి పద్మ మాదన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో 11 అంకెలతో కూడిన రైతు విశిష్ట సంఖ్య వస్తుంది. కేంద్ర ప్రభుత్వ పథకాలకు తప్పనిసరి.కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం చేపట్టే వివిధ సంక్షేమ పథకాలకు రైతు విశిష్టత సంఖ్య కీలకం కానుంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ బీమా యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులు విడుదల కావాలంటే రాబోయే రోజుల్లో రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి, అదేవిధంగా పంటల బీమా, సబ్సిడీలు, మౌలిక వసతుల కల్పన వంటి వాటిని సమర్థవంతంగా అమలు చేయాలంటే ఖచ్చితమైన రైతుల డేటా అవసరమని కేంద్రం భావిస్తోంది. ఇందులో భాగంగా బైంసా మండలంలోని వాలేగాం గ్రామంలో రైతు విశిష్ట కార్డు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని మంగళవారం వ్యవసాయ విస్తరణాధికారుల(ఏఈవో) రాజు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో ప్రధాన మంత్రి కిసాన్ యోజనతో పాటు ఎరువులు,విత్తనాల కొనుగోలు సందర్భాల్లో పండించిన పంటలు విక్రయించే సమయంలో విశిష్టత కార్డు తప్పనిసరి అనే విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టనుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోని యెడల రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రైతు విశిష్టత రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు





ప్రజాపక్షం/చందుర్తి (రుద్రంగి) : బీజేపి జిల్లా కార్యదర్శి నంద్యాడపు వెంకటేశ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఇందిరా చౌక్ ప్రాంతంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి స్థానిక ఎస్ఐ మోతిరామ్ చేతుల మీదుగా నగదు బహుమతులు, లడ్డు ప్రసాదం అందజేశారు. స్థానిక నాయకులు ఇప్ప మహేష్ సౌజన్యంతో మొదటి బహుమతిగా రూ.5000, రెండవ బహుమతిగా రూ.3000, మూడవ బహుమతిగా రూ.2000లు అందజేశారు. అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉప్పులూటి గణేష్, పడాల గణేష్, బోయిని రాజు, మీసాల రవీందర్ ,పెద్ది శ్రవణ్, శీలం కుంటయ్య, బొబ్బిలి నితీష్, టీంకు, లక్కాకుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో సంక్రాంతి సంబరాలు



ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రిలో బుధవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా అరిసెలు, సకినాలు, బొబ్బట్లు తదితర పండుగ వంటకాలను సిద్ధం చేసి ఆసుపత్రి సిబ్బందికి వడ్డించారు. పండుగ వాతావరణం ఆసుపత్రి ప్రాంగణాన్ని కళకళలాడేలా చేసింది. ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సాంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తూ నిర్వహించిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## కార్మికులకు నూతన వస్త్రాలు



ప్రజాపక్షం/మల్లాపూర్ : గుండంపల్లి గ్రా మపంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న వారికి గ్రామానికి చెందిన మార్గం నరేష్ కుమార్ పండగ సందర్భంగా నూతన వస్త్రాలను అందించారు. గ్రామపంచాయతీ కా ర్యాలయంలో సర్పంచ్ డప్పుల పద్మ నరసయ్య, ఎఎంసి చైర్మన్ పుష్పాల నరసయ్యతో కలిసి వస్త్రాలను కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల పాల్గొన్నారు.

## యువకుడి వద్ద గంజాయి పట్టివేత

ప్రజాపక్షం/గొల్లపల్లి : జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లోనీ చందోలి గ్రామ శివారులో బుధవారం బచ్చల రామ్ చరణ్ అనే యువకుడి నుంచి 89 గ్రాముల గంజాయిని పట్టుకున్నట్లు ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు. యువకుడు గంజాయితో వెళుతున్నాడని సమాచారం అందగానే చందోలి గ్రామ శివారులో గల రోడ్డులో పోలీసులు తనిఖీలు నిర్వహించి అటుగా వెళుతున్న యువకుడిని అందులోకి తీసుకొని తనిఖీ చేయగా యువకుడి నుంచి 89 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని విచారించగా అతడి వివరాలు తెలుసుకోగా వెల్గటూర్ మండలంలోని జగదేవ్ పేట గ్రామానికి చెందిన బచ్చల రామ్‌చరణ్ అనే యువకుడు చెడు వ్యసనాలకి బానిస అయి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆలోచనతో ఎండపల్లి మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన సాయి సిద్ధు వర్ధన్ అనే వ్యక్తి దగ్గర గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి పలువురికి ఎక్కువ ధరకు విక్రయించడానికి అలవాటుపడ్డాడు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు చందోలి గ్రామ శివారులో తనిఖీ చేస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న 89 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకొని సాయి సిద్ధు వర్ధన్ ,రామ్ చరణ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## గొర్రెపల్లిలో ముగ్గుల పోటీలు

ప్రజాపక్షం/మల్లాపూర్ : గొర్రెపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మహిళలతో ముగ్గుల పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పాల్గొని రంగురంగులతో ముగ్గులు వేసి ప్రతిభ కనబరిచారు. కాగా ముగ్గుల పోటీల్లో పాల్గొని ప్రథమ ద్వితీయ తృతీయ విజేతలకు చీరలను, పాల్గొన్న వారికి క్లాసు ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



# కబడ్డీలో ద్వితీయ స్థానంలో భీమ్‌గల్ క్రీడాకారిణులు



**ప్రజాపక్షం/భీమ్‌గల్:** సంక్రాంతి సంబరాలలో భాగంగా అంకాపూర్ గ్రామంలో గ్రామాభివృద్ధి సహకారంతో ఉమ్మడి జిల్లాస్థాయి మహిళల, పురుషుల కబడ్డీ టోర్న నిర్వహించగా భీమ్‌గల్ క్రీడాకారినులు రెండవ స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కూతురు సుచరిత రెడ్డి మాట్లాడుతూ గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఓటమి చెందినప్పుడు నిరుత్సాహపడకుండా ప్రతి రోజు ప్రాక్టీస్ చేయాలంటూ గెలుపొందిన క్రీడాకారినిలను అభినందించారు. భీమ్‌గల్ జట్టుకు షీల్డ్‌తో పాటు 11 వేల నగదు బహుమతిని వీడీసీ, స్థానిక ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి సహకారంతో అందించామన్నారు. కార్యక్రమంలో గోపిరెడ్డి, సర్పంచ్ దేవేందర్‌రెడ్డి, వీడీసీ అధ్యక్షులు గంగారెడ్డి, కబడ్డీ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గంగాధర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేందర్, పీడీ, ఎన్ఆర్ఐ ఎన్‌సి గంగారెడ్డి పాల్గొన్నారు.

# గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం




**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను నియమించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని బొల్లక్‌పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బేగంపేట రాజు, బండపల్లి అధ్యక్షునిగా ఏడ్గి దత్తును నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. నూతనంగా నియమకమైన అధ్యక్షులు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడం కొరకు ముందుండి రానున్న స్థానిక ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కొరకు శాయశక్తులా కష్టపడి పార్టీని ముందుకు తీసుకువెళ్ళాలన్నారు. తమపై నమ్మకం ఉంచి గ్రామ అధ్యక్షులుగా నియమించినందుకు గాను నూతన అధ్యక్షులు మండల అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీకటి విఠల్, శ్రీరాములు, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బతండాలో బైక్ చోరీ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** ఎడపల్లి మండలంలోని దుబ్బతండా గ్రామంలో ఒక మోటార్ సైకిల్ చోరికి గురైనట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన రత్లా సంతోష్ ఈ నెల 8వ తేది రాత్రి తన ఇంటి ముందు ఏపీ 25ఏసీ1134 నంబర్ గల హీరో హోండా స్ప్లెండర్ ప్లెస్ బైక్‌ను పార్క్ చేసి నిద్రపోయారు. మరుసటి రోజు తెల్లవారు జామున నాలుగు గంటలకు లేచి చూసే సరిచి అక్కడ వాహనం కనిపించలేదు. చుట్టు పక్కల ప్రాంతాల్లో ఎంత వెతికినప్పటికీ బైక్ జాడ లభించకపోవడంతో, గుర్తు తెలియని వ్యక్తులు దానిని దొంగిలించినట్లు సంతోష్ నిర్ధారించుకున్నారు. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన ఎన్జీవోస్ బృందం



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ఉమ్మడి జిల్లాలోనే పాడి పంటలకు నెలవుగా ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టును బుధవారం ఇథియోపియా నీటిపారుదల మంత్రిత్వశాఖ, సినర్గోస్ ఇంటర్నేషనల్ ఎన్జీవో నుండి 6 గురు సభ్యులతో కూడిన బృందం సందర్శించింది. వారు ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణ, విపత్తు నిర్వహణ, ఆయకట్టు వివరాలు తెలుసుకున్నారు. ఈ వివరాలను సూపరింటెంట్ ఇంజనీర్ దక్షిణామూర్తి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సాల్మాన్, ఇతర ఇంజనీర్ల బృందం వివరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వివరాలు తెలిపినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ 6 గురు సభ్యుల బృందం స్వాడైవ్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎస్ఎల్ నారాయణ, డైరెక్టర్ రఘుకిరణ్, ప్రోగ్రాం మేనేజర్ వరప్రసాద్ సౌజన్యంతో వర్కింగ్ ఆఫ్ ఇరిగేషన్ సెక్టార్ అండ్ వాటార్ మేనేజ్‌మెంట్ అనే ఇంటర్నేషనల్ స్టడీ అండ్ ఎక్స్పోజర్ విజిట్ ప్రోగ్రాంలో భాగంగా సందర్శించినట్లు వారు పేర్కొన్నారు.

# ఓటరు జాబితాలో అవకతవకలపై నిర్లక్ష్యం తగదు



**ప్రజాపక్షం/ఖానాపూర్:** పట్టణ ఓటరు జాబితాలో అవకతవకలు ఉన్నాయని తెలిసిన వాటిని సవరించకుండా ఎన్నికలకు వెళ్లడం తగదని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఖానాపూర్ మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన నాయకులు,ఈ సందర్భంగా ఖానాపూర్ పట్టణ అధ్యక్షుడు కీర్తి మనోజ్ మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ కి గతంలో మెమోరాండం ఇచ్చి ఓటర్ జాబితాలో ఒక బూత్ కు చెందిన ఓట్లు బిఎల్‌ఓల నిర్లక్ష్యం వలన ఓట్లు మరొక బూత్లోకి మారినవని ఎవరి బూత్ లోకి వాళ్ళ ఓట్లు మార్చాలని,ఎన్నిసార్లు విన్నవించిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహారిస్తున్నందున బుధవారం రోజున మరొక సారి విన్నవించేందుకు వెళ్ళగా మున్సిపల్ కార్యాలయ సిబ్బంది మెమోరాండం తీసుకోవడానికి నిరాకరించారని,కమిషనర్ అందుబాటులో లేకపోవడంతో వారికి ఫోన్ లో వివరించగా ఓటరు సవరణ సమయం అయిపోయిందని,ఇప్పుడు మార్చలేము అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు.మెమోరాండం సిబ్బందికి ఇస్తామని తెలుపగా తీసుకోవడానికి నిరాకరించారు.అందువలన మున్సిపల్ కార్యాలయం గేటుకు మెమోరాండం సమర్పించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని,ఒకటే వార్డులో 234 వేరే వార్డు ఓట్లు కలపడం దారుణం అని మిగతా వార్డుల్లో కూడా వార్డుతో సంబంధం లేని ఓటర్లను కలిపారని ఇది ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమని,రాష్ట్ర అధికార పార్టీకి అధికారులు పనిచేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ నాయిని సంతోషపట్టణ ప్రధాన కార్యదర్శులు దాసరి శ్రీనివాస్ కొండవేణి రమేష్, ఆత్మ నిర్భర్ భారత్ అసెంబ్లీ కన్వీనర్ పోల్సాని అన్ని రావు, పట్టణ ఉపాధ్యక్షుడు జెట్టి సురేందర్, ఆసం సాయికృష్ణ, మాదాసు మురళీ, బత్తుల నారాయణ, రాపెల్లి రవీందర్, ఎనగందుల నారాయణ, పీసర నర్సయ్య, అన్నపెన్న రాజశేఖర్,దుర్గి అజయ్ గౌడ్, పంభాల ప్రశాంత్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి బిఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి



**ప్రజాపక్షం/రామకృష్ణాపూర్/మంచిర్యాల:** బిఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ఎంఎల్ఎ బాల్క సుమన్ హయంలోనే క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని ఆ పార్టీ సీనియర్ నాయకులు డా. రాజా రమేష్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఆయన 'కన్నీరు పెడుతున్న క్యాతనపల్లి' శ్వేత పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో క్యాతనపల్లికి జరిగిన అభివృద్ధి శూన్యమని, నాడు బాల్క సుమన్ నిధులు మంజూరు చేయించి 90 శాతం పనులు పూర్తి చేసిన ప్రాజెక్టులకే నేడు మంత్రి వివేక్ ప్రారంభోత్సవాలు చేస్తూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇండ్ల పట్టాలు, విద్యుత్ సబ్ స్టేషన్లు, రోడ్లు, వీధి దీపాలు, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ ప్లే గ్రౌండ్ వంటి ఎన్నో సౌకర్యాలు కల్పించినట్లు గుర్తు చేశారు. ప్రతి ఇంటికి తాగునీరు అందించిన ఘనత కూడా బిఆర్ఎస్ దేనని పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఇంటిగ్రేటెడ్ మార్కెట్, స్మశాన వాటికలు, కమ్యూనిటీ భవనాలు, మహిళా భవనాల నిర్మాణాలను నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు. మంత్రి వివేక్ హయంలో క్యాతనపల్లి కన్నీరు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ పాలనలోనే ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, నాయకులు రామిడి కుమార్, మేడిపల్లి సత్యం, మాజీ కౌన్సిలర్లు మల్లయ్య, మహేష్, తిరుపతి, అనిల్ రావు, సత్తయ్య, రాజు, కుమార్, భూమయ్య, ఓదెలు, సతీష్, చంద్రకిరణ్, రాజేందర్, అరుణ్ రిషి పాల్గొన్నారు.

# వైభవంగా రంగనాథ స్వామి కల్యాణ మహోత్సవం

## నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కోనప్ప



**ప్రజాపక్షం/కాగజ్ నగర్:** కాగజ్ నగర్ పట్టణంలోని కాపువాడ కాలనీలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ గోదా దేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకకు సిర్పూర్ నియోజకవర్గ మాజీ ఎంఎల్ఎ కోనేరు కోనప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు, రైతులు సుభిక్షంగా, సుఖసంతోషాలతో ఉండేలా ఆశీర్వదించాలని స్వామివారిని ప్రార్థించినట్లు కోనేరు కోనప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిలువేరు సత్యనారాయణ, కమల్ కిషోర్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/జన్నారం:** వాట్సాప్ గ్రూపులలో వచ్చే అపరిచిత లింకులను ఓపెన్ చేసి సైబర్ మోసగాళ్ల బారిన పడవద్దని హెడ్ కానిస్టేబుల్ గోవింద్ సూచించారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో బుధవారం ఎస్ఐ గొల్లపల్లి అనుష ఆదేశాల మేరకు సైబర్ నేరాలు, ఇతర సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఈ చాలన్ పేరుతో వచ్చే సందేహాస్పద లింకులు, గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. యువత మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని, గంజాయి వినియోగం లేదా రవాణాపై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణాపాయం సంభవిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గోవింద్, కానిస్టేబుల్ శ్రీనివాస్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# హాజీపూర్ గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర

**ప్రజాపక్షం/హాజీపూర్:** హాజీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని బుగ్గగట్టు వద్ద ఈ నెల 28 నుండి 31 వరకు శ్రీ సమ్మక్క సారలమ్మల జాతరను నిర్వహించనున్నారు. ఈ జాతర నిర్వహణ బాధ్యతలు కార్యక్రమాలు గద్దెల ప్రధాన పూజారి చింతకింది లచ్చక్క, కోయ పూజారుల ఆధ్వర్యంలో జరుగుతాయని నిర్వాహకులు వెల్లడించారు. సమ్మక్క సారలమ్మల గద్దెలకు సంబంధించి ఎటువంటి కమిటీలు గాని కమిటీ సభ్యులు గాని లేరని వెల్లడించారు. స్థానిక సర్పంచ్ హాజీపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ జాతరను విజయవంతం చేయాలని పూజారి పిలుపునిచ్చారు.

# గృహజ్యోతి పథకంపై అవగాహన

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని లక్కంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో బుధవారం మండల విద్యుత్ శాఖ ఏఈ నాగేంద్ర ప్రసాద్ అధ్యక్షతన అదిలాబాద్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెంట్ ఇంజనీర్ శేషారావు, విద్యుత్ వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినియోగదారులకు అవసరమైన మేరకు విద్యుత్తు ని వినియోగించుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం గృహ జ్యోతి లబ్ధిదారులకు సబ్సిడీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని లబ్ధిదారులు మండల విద్యుత్ శాఖ సిబ్బంది, ఆడే లక్ష్మ ణ్, లైన్మెన్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ఎడపల్లిలో వివాహిత అదృశ్యం

**ప్రజాపక్షం/ఎడపలి:** ఎడపల్లి మండల కేంద్రంలో ముత్యాల శిరీష (27) అనే వివాహిత అదృశ్యమైనట్లు ఆమె భర్త మరాఠీ వీరేందర్ రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎడపల్లికి చెందిన మరాఠీ వీరేందర్ రావుకు, ముత్యాల శిరీషకు ఆరేళ్ల క్రితం వివాహమైంది. వీరికి మూడు ఏళ్ల కుమారుడు ఉన్నారు. ఈ నెల పదో తేదిన దంపతుల మధ్య స్వల్ప గొడవ జరిగింది. ఆ తరువాత శిరిష ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లగా వీరేందర్ ఆమెను వెతికి పట్టుకొని ఎడపల్లిలోని ఆమె తల్లిగారి ఇంటికి తీసుకెళ్లి అప్పగించారు. అయితే ఈ నెల 12వ తేదిన మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో శిరిష తన పుట్టింటి నుంచి ఎవరికీ చెప్పకుండా మళ్ల బయటకు వెళ్లిపోయింది. భర్త, అత్తమామలు కలిసి బంధువులు, తెలిసిన వారి ఇళ్లలో వెతికినప్పటికీ ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో వీరేందర్ రావు బుధవారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

కుంటాలలో ముగిసిన సంక్రాంతి క్రీడా పోటీలు

విజేత జట్లకు బహుమతుల ప్రధానం



**ప్రజాపక్షం/కుంటాల:**యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని,క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని సర్పంచ్ జక్కుల గజేంధర్ అన్నారు. బుధవారం కుంటాల మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఏర్పాటు చేసిన క్రికెట్, టెన్నిస్, ముగ్గుల పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విజేత జట్లకు బహుమతుల ప్రధానం చేశారు.క్రికెట్ పోటీలలో కుంటాలకు చెందిన 12 జట్లు పాల్గొనగా ఫైనల్ ల్లో శేఖర్,రాజు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి.శేఖర్ జట్టు విజేతగా నిలువగా రాజు జట్టు రన్నర్ ఆఫ్‌గా నిలిచింది. విజేత జట్టుకు రూ.5 వేల నగదు బహుమతిని సృజన విదాయనిలయం ప్రిన్సిపాల్ కె.గంగన్న అందజేయగా కప్పును డాక్టర్ సోమ సతీష్ అందజేయగా.ప్రశాంత వాతావరణంలో క్రీడాస్ఫూర్తిని చాటిన కుంటాల యువకులను సర్పంచ్ గజేంధర్ అభినందించారు.రానున్న రోజుల్లో గ్రామంలో గ్రంథాలయం, ఓపెన్ జిమ్ ఏర్పాటుచేసి అవసరమైన క్రీడా సామాగ్రీని సమకూర్చీ ప్రోత్సహించడం జరుగుతుందని పేర్కొన్నారు. యువత చెడువ్యసనాలక దూరంగా ఉండాలని,ఉన్నత చదువులను చదువుకోని తల్లి దండ్రుల కలలను సహకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సృజన ప్రిన్సిపల్ గంగన్న, విరామ హెచ్ఎం సోమ శంకర్, బి.ఆర్.ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తాద్రి, ఉప సర్పంచ్ పరికిపండ్ల వెంకటరమణ, మాజీ సర్పంచ్ జుట్టు మహేంధర్, వెంకటేష్, తాటి శివ, సట్ల శ్రీనివాస్,గుండు దేవేంధర్, రాకేష్, క్రీడాకారులు,యువకులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారం అపహరించిన మహిళ అరెస్ట్




**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని మల్లూరు గ్రామానికి చెందిన పెద్దా రె డ్డి విజయరావు ఈనెల 9న తన భార్య 1.3 తులం బంగారు నగలు, 3 గ్రాముల మాటీలు, 15 గ్రాముల వెండి పట్టగొలుసులు తన ఇంట్లో గల బీరువా నుండి పోయినట్లు స్థానిక నిజాంసాగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనలో విచారణ చేపట్టిన పోలీసులు మల్లూరు గ్రామానికి చెందిన జాందారి సాయవ్వను పట్టుకుని విచారించగా నగలు తానే దొంగిలించినట్లు ఒప్పుకుందని, నగలు రికవరి చేసి ఆమెను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శివకుమార్ పేర్కొన్నారు.

## ఘనంగా అరట్టు



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** మకర సంక్రాంతి మకరజ్యోతి దర్శన సందర్భంగా బుధవారం పెద్దవాల్గోట్‌లో పురోహితులు గురుస్వామి కులకర్ణి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రధాన వీధులలో అయ్యప్పస్వామి అరట్టు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, అయ్యప్ప అబిషేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, ఉపసర్పంచ్ రాములు, శ్రీకాంత్‌గౌడ్, కిషన్‌రెడ్డి, దాసు, రవిరాజ్, ప్రభాకర్‌రెడ్డి, గంగారెడ్డి, రవిరాజు మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## రసవత్తరంగా కొనసాగిన క్రికెట్ టోర్నమెంట్

**ప్రజాపక్షం/పిట్లం:**పిట్లం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జొన్న ప్రశాంత్‌రెడ్డి, అబ్దుల్ ఫెరోజ్ సీఆర్‌పీఎఫ్ జ్ఞాపకార్ధం క్రికెట్ టోర్నమెంట్ రసవత్తరంగా కొనసాగుతుంది. కీర్తి శేషులు జొన్న ప్రశాంత్ 5వ వర్ధంతి సందర్బంగా ఆయన చిత్రపటానికి గ్రామ సర్పంచు కుమ్మరి శేఖర్, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ యువజన నాయకులు అబ్దుల్ ఇంరోజ్, వార్డు సభ్యులు గాండ్ల లింగం, కాటేపల్లి హన్మండ్లు, డైరెక్టర్ షేక్ నజీర్, సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, శపథంరెడ్డి, కుమ్మరి జితేంధర్, నవీన్, అశోక్, హన్మండ్లు, రామకృష్ణ, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్ అందజేసిన సర్పంచ్

**ప్రజాపక్షం/నిజాంసాగర్:**నిజాంసాగర్ మండలంలోని మల్లూరుతాండా యువతకు ఆ గ్రామ సర్పంచు నారాయణ నాయక్ బుధవారం క్రికెట్ కిట్‌ను వితరణ చేశారు. గ్రామంలోని యువతను క్రీడల పరంగా మరింతగా ప్రోత్సాహించాలన్న సంకల్పంతో యువతకు క్రికెట్ కిట్‌ను అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు. యువత క్రీడల్లో మరింత నైపుణ్యం సాధించి గ్రామ స్థాయిలోనే కాకుండా మండల, జిల్లా, రాష్ట్రలో తమ ప్రతిభను కనబర్చాలని కోరారు.

## బండారి రవీందర్ జ్ఞాపకార్థం దుప్పట్లు పంపిణీ



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ మండలం ఎర్వచింత ల్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో శాంతినికేతన్ డిసెబుల్డ్ స్కూల్, జిల్లా అవాల్ సంస్థ సీఈఓ బండారి రమేష్ ఆధ్వర్యంలో బుధవారం దుప్పట్లు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ బండారి పుష్ప భర్త బండారి రవీందర్ గత ఏడాది డిసెంబర్‌లో మరణించగా ఆయన జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులతో కలిసి సేవా కార్యక్రమంగా సుమారు 50 కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ బండారిపుష్ప రవీందర్‌లు గతంలో ఎంపీటీసీగా సేవలందించగా ఈ సందర్భంగా బండారి రవీందర్ సేవలను కాలనీ వాసులు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బండారి వంశీ, శివ, ఉప సర్పంచ్ విజయ్ ఫకీర్ సింగ్, మాజీ సర్పంచ్ కోడారి గోపాల్, మాజీ వైస్ ఎంపీపీ వాల్ సింగ్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్,డిఫెన్స్ అకాడమి బాధ్యులు బండారి సత్తన్న, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు బిక్కు నాయక్, ఐకేపీ విఓఏ రవీందర్, వార్డు సభ్యులు, రాజన్న, రాజేందర్, ఆర్‌ఎంపీ లక్ష్మి రాజం, ఎఫ్ ఏ పీర్యా, గ్రామస్తులు రాజన్న, లింగన్న, ధర్మన్న, రాజారామ్ తదితరులు పాల్గొన్నారు.

## రేపటి టార్చ్ ర్యాలీలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

మండల విద్యాధికారి బండారి మధు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17 నుంచి సీఎం కప్ పోటీలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఈ నెల 16న సీఎం కప్ పోటీల సందర్భంగా జిల్లా కలెక్టర్, క్రీడల శాఖ ఆదేశాల మేరకు టార్చ్ ర్యాలీని నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఎంఈఓ బండారి మధు తెలిపారు. ఇందులో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువకులు, యువజన సంఘాల నాయకులు,క్రీడాకారులు, క్రీడా సంఘాల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, విద్యార్థిని విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి కోరారు.

## గుండెపోటుతో రామగిరి హైస్కూల్ ప్రిన్సిపల్ మృతి



**ప్రజాపక్షం/రామగిరి:** రాంనగర్‌లో రామగిరి హైస్కూల్ 1996 సంవత్సరంలో విద్యాసంస్థను స్థాపించి ఈ యొక్క హైస్కూల్‌కు ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించి ఉమ్మడి కమాన్పూర్ మండలంలోని ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత చదువులు చెప్పి ఎంతోమంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాడు. ఇతను విద్యతో పాటు తెలంగాణ రాష్ట్రం కోసం విద్యావంతుల చైర్మన్‌గా చురుకైన పాత్ర పోషించాడు ఇతను సేవాబావం నిజాయితీ సమాజంపై ఉన్న అపారమైన ప్రేమతో అందరి మన్నలు పొంది విద్య ఉద్యమం సేవ రంగాలలో ఉమ్మడి కమాన్పూర్ మండలం లో పేరు ప్రఖ్యాతలుపదవ తరగతి పూర్వ విద్యార్థులు అల్లెపు. శ్రీనివాస్, కొండ. శంకర్, బర్ల. నరేందర్, ఇమ్రాన్, హరి, తిరుపతి, విజయ్, ప్రవీణ్ ఆయన ఆత్మకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పిట్లంలో చోరీ



**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలకేంద్రంలో మంగళవారం రాత్రి దొంగలు హల్‌చల్ సృష్టించారు. మండలకేంద్రంలోని ముకుంద్‌రెడ్డి కాలనీలో గుర్తు తెలియని దుండగులు తాళం వేసి ఉన్న 5 ఇండ్ల తాళాలు పగులగొట్టి చోరికి పాల్పడ్డారు. ఈ ఘటనలో అల్లాపూర్ గ్రామానికి చెందిన కాసాల జనార్దన్‌రెడ్డి ఇంట్లో కొంతమేరకు నగదు, బంగారు చైను, వెండి పూజ సామాగ్రిని దొంగతనం చేయగా మిగతా వారి ఇళ్ళల్లో ఎలాంటి వస్తువులు అపహరణకు గురికాలేదని ఎస్సై టి.వెంకట్‌రావు పేర్కొన్నారు.

## ప్రహరీ కూల్చివేతపై కోర్టుకు వెళతాం



**ప్రజాపక్షం/భీమ్‌గల్:** ప్రహారీ కూల్చివేసే సమయంలో ఎలాంటిము ందస్తు నోటీసులు గానీ సమాచారం గాని లేకుండా అధికారులు కూ ల్చివేయటం జరిగిందని చౌక్కం ఇజ్రాయెల్ ఆరోపించారు. బుధవా ర ం టెన్త్ వార్డులో అతను కుటుంబ సభ్యులతో కలిసి మీడియా సమావే శం ఏర్పాటు చేశారు. తాను తన కుటుంబ సభ్యులు ఎవరు లేకుండా చూసి అనుమతి ద్వారా నిర్మించిన ప్రహారీని కూల్చివేయడాన్ని ఆయన తప్పుబట్టారు. నోటీసులు లేకుండా ప్రహారీ క్ూలివేసిన ప్రతిఒక్కరిపై కోర్ట్‌లో కేసు నమోదు చేస్తానన్నారు. తనకు జరిగిన నష్టాన్ని కోర్ట్ ద్వారా భర్తీ చేసుకుంటానన్నారు. తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారి ఒత్తిడితో అధికారులు ప్రహారీ కూల్చివేయటం సమంజసం కాదన్నారు. ఏదైనా ఉంటే ముందస్తు నోటీసులు ఇచ్చేది ఉండేవన్నారు. కోర్ట్‌లో కేసు ఉండగా ఇలాంటి నిర్ణయం ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. సమావేశంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అర్చకుడికి ఘన సన్మానం



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం మండలం బాగాపూర్ శివారులో గల నారాయణ గుట్టగా పిలిచే రాజ్యలక్ష్మి సమేత లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం లో అర్చకుడిగా గత 15 సంవత్సరాలుగా పూజలు నిర్వహిస్తు సేవ చేస్తున్నందుకు గాను,పెరంబుదూర్ నరసింహస్వామి ని లక్ష్మీనారాయణ స్వామి ఆలయ కమిటీ సభ్యులు భోగి,సంక్రాతి పండగ పర్వదినాన ఆలయ అర్చకుడు నరసింహస్వామిని శాల్వాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఇలాగే మీ సేవలు కొనసాగించాలని కోరడం జరిగింది.మార్చి 2న జరిగే లక్ష్మీనారాయణ కళ్యాణం కొరకు లక్కీ డ్రా బుక్కులను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది.ఈ లక్కీ డ్రా ద్వారా వచ్చే డబ్బులను స్వామివారి కళ్యాణానికి అన్నదానానికి వినియోగించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాగాపూర్ సర్పంచ్,ఆలయ కమిటీ సభ్యులు బాగాపూర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ మండలం బీర్నంది గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ కబ్బాడి యూత్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది.గత ఐదు రోజులుగా నిర్వహించడం జరిగింది.ఇందులో గెలుపొందిన జట్టుకి 4000 రూ ప్రైజ్ మనీ సర్పంచ్ జక్కుల నవీన్ యాదవ్ చేతుల మీదగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ యువత చెడును వేసనాళ్లకు దూరంగా ఉండాలి అంటే ఇలాంటి ఆటలు మానసిక ఉల్లాసాన్ని ప్రశాంతతని కల్పిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాగుల రాకేష్,వార్డు సభ్యులు గంగనాయక్,ఆర్మూర్ చంద్రమౌళి,టోర్నమెంట్ మెంజ్మెంట్ ఉప్పరి శశికుమార్ ఆర్మూరి అజయ్,సాగర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పతంగుల పంపిణీ

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామంలో దాసరి పూర్ణిమ గణేష్ ఆధ్వర్యంలో పతంగులు పంపిణీ చేశారు. బుధవారం సుమారు రెండువందల పతంగులు పిల్లలకు సర్పంచ్ కొండ రమేశ్‌గౌడ్ చేతుల మీదుగా గాలిపటాలను అందించి ప్రజాప్రతినిధి దాసరి గణేష్‌పూర్ణిమ తమ ఉదారత చాటుకున్నారు. పిల్లలు సంక్రాంతి పండుగ ఆనందంతో జరుపుకోవాలని సంకల్పించారు.అంతేకాకుండా గ్రామప్రజలు పండుగ వాతవరణంలో జరుపుకోవాలని సర్పంచ్ మాట్లాడారు. కార్యక్రమంలో మాజి ఉపసర్పంచ్ పెంజర్లదేవయ్య, గుర్రాల రాజిరెడ్డి, స్కైలాబ్ శ్రీనివాస్‌రెడ్డి, దండు నర్సయ్య, దాసరి సతీశ్, అందె చంద్రం తదీతరులున్నారు.